

## హోలి పౌర్ణమి శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, జర్నలిస్టులకు, అధికారులకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, మహిళామణులకు, విద్యా, వ్యాపార వాణిజ్యవేత్తలకు హోలి పౌర్ణమి శుభాకాంక్షలు.. పండుగ సందర్భంగా మంగళవారం కార్యాలయానికి సెలవు. కావున సంచిక వెలువడదు. పున: దర్శనం బుధవారం.

ఇట్లు: మేనేజ్ మెంట్, వరంగల్ వాయిస్

# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 073
పేజీలు : 06 | వెల: రూ.5/-

సోమవారం
మార్చి 02, 2026

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




వివరాలు 2లో..

# అన్నారం దర్గా X పాలకవర్గం

- దర్గాలో దౌర్జన్యపు వసూళ్లు
- ఇక చెల్లవన్న గ్రామ పాలకవర్గం
- భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవంటూ హెచ్చరిక
- నాగుల్ మీరా పుట్ట కొబ్బరి చిప్పలు వ్యవహారంలోనూ వివాదం



పర్వతగిరి మండలం అన్నారంలోని యాకూబ్ షావలి దర్గాలో అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. భక్తితో దర్గాను దర్శించుకుందామని వస్తే ఇక్కడున్న సిబ్బంది నిలువు దోపిడీ చేస్తున్నారన్న ఫిర్యాదులు గత కొంత కాలంగా వెల్లువెత్తుతున్నాయి. దీంతో దౌర్జన్యపు వసూళ్ల అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సిబ్బంది ఆగడాలు రోజురోజుకూ హెచ్చుమీరడంతో అన్నారం గ్రామ పాలకవర్గం రంగంలోకి దిగింది. భక్తుల నుంచి ఎలాంటి దౌర్జన్యపు వసూళ్లు చేయకూడదంటూ సిబ్బందిని హెచ్చరించింది. కందూర్ చేసుకునే భక్తులు మొక్కులు అప్పగించే సమయంలో ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకూడదన్నారు. అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే సంబంధిత సిబ్బందిపై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పొట్ట, తలకాయ వక్ఫ్ బోర్డు నిర్ణయించిన రూ.700 మాత్రమే విక్రయించాలని, అంతకు మించి అమ్మితే సహించబోమని హెచ్చరించారు. నాగుల్ మీరా పుట్ట కొబ్బరి చిప్పలు వ్యవహారంలోనూ నెలకొన్న వివాదాన్ని పరిష్కరించాలంటూ అన్నారం గ్రామ పాలకవర్గం సూచించింది. అయితే దౌర్జన్యపు వసూళ్లకు అలవాటు పడిన సిబ్బంది పాలకవర్గం మాట వింటుందా అన్న ప్రశ్న ఉద్భవిస్తోంది. ఒకవేళ గ్రామ పాలకవర్గం మాటని దర్గా సిబ్బంది వినకపోతే తదుపరి చర్యలు ఏ విధంగా ఉంటాయన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

- వరంగల్ వాయిస్, పర్వతగిరి



6లో..

## సొంతింటి కల నెరవేర్చుతున్నాం

- రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి



5లో..

## గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి
- ములుగు కలెక్టర్ దివాకర టీఎస్



2లో..

## కొత్త కాలనీలకు రహదారులు

- కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్
- కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ మరుపల్ల రవి



6లో..

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలి

- ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ
- ముగిసిన డీసీసీ అధ్యక్షుల రాజకీయ శిక్షణ తరగతులు

# అన్నారం దర్గా X పాలకవర్గం

- దర్గాలో దౌర్జన్యపు వసూళ్లు
- ఇక చెల్లవన్న గ్రామ పాలకవర్గం
- భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవంటూ హెచ్చరిక
- నాగుల్ మీరా పుట్ట కొబ్బరి చిప్పలు వ్యవహారంలోనూ వివాదం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** అన్నారం యాకూబ్ షావలి దర్గాలో అక్రమ వసూళ్ల అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. దీంతో అన్నారం గ్రామ పాలకవర్గం రంగంలోకి దిగింది. దర్గాకు విచ్చేస్తున్న భక్తుల నుంచి ఎలాంటి దౌర్జన్యపు వసూళ్లు చేయకూడదంటూ అన్నారం గ్రామ పాలకవర్గం దర్గా సిబ్బందిని హెచ్చరించింది. భక్తి శ్రద్ధలతో కందూర్ చేసుకునే భక్తులు మొక్కులు అప్పచెప్పే సమయంలో ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకూడదని స్పష్టం చేశారు. అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే సంబంధిత సిబ్బందిపై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పొట్ట, తలకాయ వక్ఫ్ బోర్డు నిర్ణయించిన రూ.700 వరకు మాత్రమే విక్రయించాలని, అంతకు మించి అమ్మితే సహించబోమని హెచ్చరించారు. కాదు.. కూడదంటే దర్గా ప్రక్షాలన తప్పదంటూ సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు.

**బోర్డు నిర్వహణపై ప్రశ్నలు..**

దర్గా నిర్వహణ ప్రస్తుతం వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగుతున్నప్పటికీ, 'నాగుల్ మీరా పుట్ట' కొబ్బరి చిప్పలు వ్యవహారాన్ని మాత్రం స్థానిక సిబ్బందికి అప్పగించడం ఏంటని గ్రామ పాలకవర్గ సభ్యులు ప్రశ్నించారు. మొత్తం దర్గా నిర్వహణ బోర్డు చేతుల్లో ఉన్నప్పుడు కేవలం పుట్ట, కొబ్బరి చిప్పల నిర్వాహణను సిబ్బందికి ఇవ్వడం సరికాదంటున్నారు. దీనిపై గ్రామ పాలకవర్గం దర్గా సూపరింటెండెంట్ ను నిలదీశారు. ఈ వ్యవహారానికి బాధ్యులైన అధికారులపై ఉన్నత స్థాయి బోర్డు సభ్యులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

**పాలకవర్గంపై సందేహాలు..**

ఇదిలా ఉండగా, గతంలో కూడా ఇదే విధంగా దౌర్జన్యపు వసూళ్లను గ్రామ కాంగ్రెస్ నాయకులు అడ్డుకుని నిలిపివేసిన ఘటనను స్థానికులు గుర్తు చేస్తున్నారు. అయితే పైస్థాయి నాయకుల ఒత్తిళ్లతో ఆ చర్యల నుంచి వెనక్కి తగ్గారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అదే వ్యక్తులు సిబ్బందిని హెచ్చరించడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటనే చర్చ సాగుతోంది. పాలకవర్గం ఈసారి తమ మాటపై నిలబడుతుందా? లేక మళ్లీ వెనకడుగు వేస్తుందా? అనే సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.



**అక్రమ వసూళ్లు నిలిపివేయాలి..**

యాకూబ్ షావలి దర్గాలో భక్తుల నుంచి దౌర్జన్యపు అక్రమ వసూళ్లు పూర్తిగా నిలిపివేయాలన్న డిమాండ్ సర్వత్రా వినిపిస్తోంది. దర్గా పరిపాలన పారదర్శకంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి మెరుగుపడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గల్లాల వద్ద వసూళ్లను ఆపకపోతే ప్రతిఘటన తప్పదంటూ హెచ్చరిస్తున్నారు.



# కొత్త కాలనీలకు రహదారులు

- కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్
- కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగర పరిధిలో నూతనంగా వెలుస్తున్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తాను చొరవ చూపుతానని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యాలయంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి చాహత్ బా జ్పాయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి అభినందించారు. అదే విధంగా డివిజన్ లోని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. ముకుంద జగదాంబ కాలనీల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మంకీ ఫుడ్ కోర్ట్ మీదుగా బైపాస్ రోడ్డు వరకు వందలాది వాహనాలు, బస్సులు వెళుతున్నందున రోడ్డు ఎగుడు దిగుడుగా, కంకర తేలి ప్రమాదాలకు నిలయంగా మారిందని సూచించారు. ముకుందా లేఔట్ లో ఉన్న పార్కును అభివృద్ధి చేయాలని, అక్కడినుంచి అవంత హోటల్ 60 ఫీట్ల రహదారిని అమలు పరచాలని, మంకీ ఫుడ్ కోర్టు వద్ద ఆగిపోయిన డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని, ముకుంద కాలనీకి ఆనుకొని ఉన్న చెట్లు, చెదారాన్ని తొలగించాలని జిల్లా కలెక్టర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ని కోరారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని మహానగర పాలక సంస్థ ఈఈ సంతోష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగదాంబ కాలనీ అధ్యక్షులు చుంచు పాపయ్య, ముకుంద కాలనీ అధ్యక్షులు భూక్య వినయ్, ముత్తినేని నవీన్, గజ్జెల అర్జున్, మాసాడి మల్లయ్య, ఎడ్ల క్రాంతి కుమార్, వెంకటపతి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మాజీ స్పీకర్ దుద్దిళ్లకు నివాళి..**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్.రవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏఎల్ఎంఎస్సీ కమిటీ ఎన్నిక

**ప్రకటించిన అంగన్వాడీ టీచర్ నారగాని అనిత**



**వరంగల్ వాయిస్, నడికుడ :** నడికూడ మండలం కేంద్రంలో నాలుగు అంగన్వాడి కేంద్రాలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కుడ్ల మలహార్ రావు చైర్ పర్సన్ గా అలాగే మొత్తం 11 మంది సభ్యులతో ఏఎల్ఎంఎస్సీ కమిటీని ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కుడ్ల మల్లాల్ రావు పాల్గొని అంగన్వాడి సెంటర్ల పనితీరు మెరుగుపడేలా ఉండటానికి ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తరిగొప్పుల సంపత్, వార్డ్ మెంబర్లు తాళ్లపల్లి స్రవంతి, తాళ్ల జ్యోతి, తాళ్ల మనిషా, దుప్పటి ఐలయ్య, దుప్పటి సదానందం, నాయకులు రావుల సురేష్, బుర్ర శరత్, అంగన్వాడీ టీచర్ నారగాని అనిత, ఆయా దుప్పటి శాంత, గర్భిణీలు, బాలంతలు, పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై ఏళ్ల స్నేహం – ఏనుగల్లులో ఆత్మీయ వేడుక



మండలంలోని ఏనుగల్లు గ్రామంలో 2001–2002 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఎంతోకాలం తర్వాత పాత స్నేహితులు, గురువులు కలుసుకోవడంతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. ప్రధానోపాధ్యాయులు సమ్మయ్యతో పాటు ఉపాధ్యాయులు రాములు, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, రావు మనోహర్, రామ్మూర్తి, నర్సింగ్ తదితరులు హాజరై పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా గురువులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అరిగేలా రామకృష్ణ, తొర్రి లక్ష్మణ్ యాదవ్, బైరాజు, తదితరులు పాల్గొన్నారు. – **వరంగల్ వాయిస్, పర్వతగిరి**


# FORM IV

Statement about ownership and other particulars about newspaper **WARANGAL VOICE** to be published inthe first issue every year after the last day of February.

1. Place of publication : WARANGAL
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : **GADDAM KESHAVAMURTHY**
   Nationality : Indian
   Address : H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
4. Publisher's Name : **GADDAM KESHAVAMURTHY**
   Nationality : Indian
   Address : H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
5. Editor's Name : **GADDAM KESHAVAMURTHY**
   Nationality : Indian
   Address : H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
6. Names and addresses of individualswho own the newspaper and partners orshareholders holding More thanone per cent of the total capital :
   **GADDAM KESHAVAMURTHY,** Indian, H.NO. 4-7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.

I, **GADDAM KESHAVAMURTHY** hereby declare that the particulars given above are true to the best of myknowledge and belief.

Sd/- **GADDAM KESHAVAMURTHY**
Publisher

**Dt.02.03.2026**

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GREATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, మార్చి 02, 2026

# ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

- గుడిసె వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి
- సీపీఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి




**వరంగల్ వాయిస్, హనుమకొండ/ పలువెల్పుల :** దేశంలోని పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సీపీఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. సోమవారం పలువేల్పుల గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెల కేంద్రం వద్ద సిపిఐ శాఖ సమితి సమావేశం ఆ పార్టీ శాఖ కార్యదర్శి గొర్రె నందిని అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఆచరణలో అరాకొర అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నాయని, స్థానికంగా కనీస మౌలిక సదుపాయాలు సైతం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. పేదల కోసం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. పేదలు ప్రభుత్వ భూములలో నిలువ నీడ కోసం గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, వారికి ఇంటి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని గత అనేక దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న పాలక ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప పేద ప్రజలకు మాత్రం ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పట్టాలు అందని ద్రాక్షగానే మిగిలాయని అన్నారు. పాలకులు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి దామెర సుదర్శన్, నాయకులు గూగులోత్ సురేష్, పాకాల సంతోష్, పులి ముత్తయ్య, నతనీయల్, బొక్క ఈశ్వర, పులి యశోద, దేవరకొండ జయ, గుగులోతు పర్ణిక, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వర్గీయ డి. శ్రీపాదరావు జయంతి వేడుకలు

**వరంగల్ వాయిస్, ములుగు:** సోమవారం కలెక్టరేట్ లో స్వర్గీయ డి. శ్రీపాదరావు జయంతి సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి పి ఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, శివకుమార్, కలెక్టరేట్ పరిధిలోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమాజసేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి

**వరంగల్ వాయిస్ హనుమకొండ:** రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ ట్రస్ట్ వారి సహకారం తో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ, లష్కర్ బజార్ లోని అర్బన్ రెసిడెన్షియల్ అనాథ బాలురుల ఆశ్రమంలో 40 వేల విలువ గలిగిన పెద్ద నీటి నిలువ సంప్ ను కట్టించడం జరిగింది. ప్రారంభోత్సవం సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మానవ సేవ మాధవ సేవ అన్నారు, ప్రతి ఒక్కరూ సమాజ సేవకు ముందుకు రావాలన్నారు. పేద అనాథ పిల్లలు నీటి సౌకర్యం కోసం ఇబ్బంది పడుతుండడంతో ముందు వేసవిలో పిల్లలు ఇంకా ఇబ్బంది పడతారని భావించి రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ ట్రస్ట్ వారి ని సహకరించమని అడుగగానే వారు ముందుకు వచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ ఆఫీసర్లు అయినా అందరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు, అలాగే వీరికి అనురాగ్ సొసైటీ తరపున పరీక్షలు దగ్గర పడుతుండడంతో పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు, స్టేషనరీ స్టీల్ వాటర్ బాటిల్స్ తదితర వస్తువులు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, ట్రస్ట్ ప్రెసిడెంట్ సిద్దార్థ రెడ్డి, రమేష్, శామ్ సుందర్, బాపిరెడ్డి, రగోత్తమ్ రెడ్డి, కాంట్రాక్టర్ దేవేందర్ రావు, దీప, శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ పోలీసులకు క్యాష్ రివార్డ్

**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సోమవారం అధికార కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. దీనికి ఆకర్షితులైన డీజీపీ సాయుధ పోలీసులకు అభినందనలు తెలియజేయడంతో పాటు, గార్డ్ సాయుధ పోలీసులకు క్యాష్ రివార్డ్ ప్రకటిస్తూ డ్యూటీ నోట్ బుక్ లో తన చేతి రాతతో ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో సాయుధ పోలీసులు డీజీపీని కలసి గ్రూప్ ఫొటో దిగి సాయుధ పోలీసులు సంతోష పడ్డారు.




# నేరెళ్ల శైలజకు డాక్టరేట్

- ఓబీసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం భాస్కర్ పర్యవేక్షణలో అర్థశాస్త్రం విభాగంలో 'ఆహార–ఆహారేతర పంటల ఆర్థిక విశ్లేషణ'కు గాను నేరెళ్ల శైలజకు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓబీసీ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలోని ఓబీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేరెళ్ల శైలజకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ అధ్యక్షుడు, మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తించుకుంటూనే పేదరికమే తన ఆయుధంగా మలుచుకొని కష్టపడి ఉన్నత విద్యనభ్యసించి అత్యున్నతమైన పీహెచ్ డీ డిగ్రీని సాధించడం గొప్ప విషయమన్నారు. డాక్టర్ శైలజను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఉన్నత విద్యలో రాణించాలని, ఉపాధి అవకాశాలను పొందాలని కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నేరెళ్ల శైలజ మారుమూల ప్రాంతం నుంచి తెలుగుమీడియంలో విద్యను అభ్యసించి డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ నేరెళ్ల మౌనిక సామాన్య కల్లు గీత కార్మిక కుటుంబానికి చెందినవారని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యను అభ్యసించి న ఆమె నా పర్యవేక్షణలో పీహెచ్ డీ చేసి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. పీహెచ్ డీ డిగ్రీ పొందడం వరకే పరిమితం కాకుండా పోస్ట్ డాక్టోరియల్ పరిశోధనలు, జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని కాలానుగుణంగా వచ్చే మార్పులను అవగాహన చేసుకోవాలని, వృత్తి నైపుణ్యాలను పెంచుకొని మెరుగైన ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. ప్రొఫెసర్ పద్మజా రాణి మాట్లాడుతూ మహిళలు నేరెళ్ల శైలజ లాగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని, అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు.

ఓబీసీ జాయింట్ సెక్రటరీ వేణుమాధవ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని మారుమూల ప్రాంతం నుంచి కాకతీయ విశ్వవిద్యాలయంలో చదివి డాక్టరేట్ పొందడం చాలా గర్వంగా ఉందన్నారు. అనంతరం సన్మాన సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ పర్యవేక్షణలో అనేకమంది పరిశోధక విద్యార్థులు ఎంఫిల్ పీహెచ్ డీ పట్టాలు పొందడం గర్వించదగిన విషయమన్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నిరంతర పరిశోధక సలహాలు ఇస్తున్నందుకు భాస్కర్ ను అభినందిస్తున్నామన్నారు. అంతేకాకుండా సామాజిక సేవలో స్వచ్ఛందంగా పాల్గొంటూ స్వచ్ఛంద సంస్థలకు, యువకులకు మార్గదర్శకంగా ఉంటున్నందుకు ఆయనకు ప్రత్యేక అభినందనలు చెబుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాళ్లపల్లి రామస్వామి గౌడ్, బోనగిరి యాదగిరి గౌడ్, సంధ్య రాణి, ఓబీసీ జాయింట్ సెక్రటరీ ఎంఎన్ మూర్తి, చక్రపాణి, ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనగంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారస్తుడు శేర్ల చిన్న మల్లేశం ఇటీవల స్వర్గస్తులైనారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల పరపతిసంఘం తరపున సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు ఒక లక్ష రూపాయలు వారి కుమారుడు ప్రదీప్ కు అందజేసినారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లురి బాబురావు కాసర్ల రాజు, యుగేందర్ బేతి రాజు భద్రయ్య, కుమార్ స్వామి , వలిషట్టి మురళి , పిన్న రాజేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్ళు గోశాల గోమాతలకు
### దాన బస్తాల వితరణ

**వరంగల్ వాయిస్, గణపురం:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు ములుగు జిల్లా కేంద్రంలో ఏఎస్ఐ గా పనిచేస్తున్న బండారి శంకరయ్య, తిరుపతమ్మ దంపతులు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మొదట స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాలు అందజేసిన శంకరయ్య తిరుపతమ్మ దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

**వరంగల్ వాయిస్, గణపురం:** గణపురం కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ దేసు సతీష్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అప్పయ్య పల్లి సర్పంచ్, ఎలుక పెల్లి రమేష్ పాల్గొని 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పరీక్ష సామాగ్రి అందించడం జరిగింది . గత ఐదు సంవత్సరాలుగా ప్యాడ్ లు అందిస్తున్నమండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ను ఉపాధ్యాయ బృందం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిక్క సంపత్, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ, అంబేద్కర్ సంఘ వ్యవస్థాపక సభ్యులు కట్ల శంకరయ్య, ఉప ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి, దూడపాక దుర్గయ్య, డీలర్ దూడపాక శ్రీనివాస్, సిలువేరు ఉదయాకర్, ఉపాధ్యాయులు సరిత రమేష్, రాంబాబు, రమేష్, సంఘ నాయకులు కొంపెల్లి సాంబయ్య, పెండేలా తిరుపతి, శివ పాల్గొన్నారు.

# రాజ్యసభ సీటు మాదిగలకు కేటాయించాలి

- ఎంఎస్పీ డిమాండ్
- మాదిగ జాతికి కాంగ్రెస్ అన్యాయం చేస్తోంది: జాతీయ నేత మంద కుమార్ ధ్వజం




**వరంగల్ వాయిస్, హన్మకొండ :** తెలంగాణ రాష్ట్రం నుంచి ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటును వెంటనే మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని మాదిగ సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్ ఎంఎమ్మెస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**రాజకీయ అన్యాయంపై ఆగ్రహం..**

గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు కేటాయించాల్సిన ఎమ్మెల్యే స్థానాలను తగ్గించి మాలలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మాదిగ జాతికి తీరని అన్యాయం చేసిందని మంద కుమార్ విమర్శించారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికలు రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వుడ్ పార్లమెంటు స్థానాల్లో ఒక్కటి కూడా మాదిగలకు కేటాయించకుండా కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు.

నామినేటెడ్ పదవులు కేవలం ఎన్నికల సీట్లే కాకుండా, నామినేటెడ్ పదవుల్లో కూడా మాదిగలకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రికి హెచ్చరిక..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, తక్షణమే రాజ్యసభ సీటును మాదిగ నేతలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, నాయకులు మంద రాజు మాదిగ, ఏకు శంకర్ మాదిగ, సుంచు రజిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గడువు పొడిగింపు
### పార్ట్ టైం బోధనా సిబ్బందికి స్వాగతం

**వరంగల్ వాయిస్, కేయూ :** 2025–2026 విద్యా సంవత్సరం మిగిలిన కాలానికి గాను కాకతీయ విశ్వవిద్యాలయంలో వివిధ విభాగాలలో పార్ట్ టైం బోధనా సిబ్బంది నియామకానికి సంబంధించి దరఖాస్తులను ఆహ్వానిస్తూ గతంలో ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన మేరకు దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 28 ఫిబ్రవరిగా నిర్ణయించారు. అయితే అభ్యర్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని, దరఖాస్తుల సమర్పణకు గడువును మార్చి 4వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి, నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించవలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.kakatiya.ac.in ను సందర్శించాలన్నారు.



## పదవి విరమణ అభినందన సభ

**వరంగల్ వాయిస్, మామునూర్ :** పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్ అధ్యక్షతన గత 34 సంవత్సరాలుగా పనిచేస్తున్న పీఆర్ఓ, లైబ్రేరియన్ పదవి విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సదందర్భంగా వారి సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు విజయ్, రవీందర్, వెంకటేశ్వర రావు, సోమాని నాయక్, సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్పీ జనార్ధన్ రెడ్డి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ రాగ్యానాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేశ్, ఏఓ కల్పన రెడ్డి, ఆర్ఐ చంద్రశేఖర్, నవీన్, నరేష్, మహేశ్, సీఎల్ఐ రామ్మూర్తి, దీపక్, అశోక్, రాజ్యలక్ష్మి, ఆర్ఎస్ఐ రాజేష్, అనిల్, బాపురెడ్డి, ఏఎల్ఐ అరుణ, రాధిక, ఆఫీసు సూపరిండెంట్ పార్వతి, మాధవి, ఐటీ కోర్సీ రాజు, అనూష, పర్వీన్, ఏఆర్ఎస్ఐ రామదాసు, సీసీ సుమన్, రామాంజనేయరెడ్డి, ఫార్మసీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మసూద్, సిబ్బంది, అధికారులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులకు ఉద్యమిద్దాం

- హింస, అత్యాచారాలను వ్యతిరేకించండి
- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదా లక్ష్మి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమాజంలో మహిళల హక్కులే మానవ హక్కులుగా ప్రకటించి ఆర్థిక సాంఘిక రాజకీయ రంగాలలో జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు భాగస్వామ్యం కల్పించినప్పుడే సమాజాభివృద్ధి మహిళల సాధికారిక సాధించబడుతుందని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదా లక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రంలోని మహిళా సమఖ్య కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాస మల్ల దీన అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవనికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో సనాతన ధర్మం పేరు తోటి మహిళలకు హక్కులు లేకుండా చేసి దోపిడి పాలకవర్గాలు మహిళా శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ దోపిడీ పాలకవర్గాలని నిర్మూలించడం ద్వారానే శ్రమజీవుల హక్కులతో పాటు మహిళా హక్కులు సాధ్యమవుతుందని తెలిపారు నిస్సిగ్గుగా పసి పిల్లలపై హింస హత్యాచారాలను అరికట్టలేని పాలకవర్గాలు గద్దె దిగాలన్నారు. చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన హామీ అమలు కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆరో గ్యారంటీలు ఇచ్చిన ప్రభుత్వం వాటి అమలుకు వెంటనే పూనుకోవాలని తెలిపారు విద్యార్థినులకు స్కూటీలు యువ మహిళ పెండ్లికి తులం బంగారం మహిళా సాధికారిక 4 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని భూమి లేని నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ గోపాల్పూర్ గ్రామ సర్పంచి కర్రే లక్ష్మి, విద్యార్థి నాయకురాలు జ్యోతి సలకుల స్వరూప మంగా, తిరుమల, ఉమా స్వరూప తదితరులు పాల్గొన్నారు



# ఎర్రగట్టు జాతర

## ఉత్సవ కమిటీ నియామయం

◆ ఐదుగురు ప్రత్యేక ఆహ్వానితులు
◆ ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** హసన్ పర్తి మండలంలో ఐదు రోజుల పాటు నిర్వహించనున్న శ్రీ ఎర్రగట్టు వెంకన్న జాతర ఉత్సవ కమిటీని సోమవారం దేవాదాయ శాఖ ప్రకటించిన ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధికారి వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులుగా మార్క రాజు, తోట శ్రీనివాస్, చింతల రమేష్, చాగంటి సదానందం, సంఘాల సుమన్, గండే సందీప్, పెద్దమ్మ జితేందర్, ప్రత్యేక ఆహ్వానితులుగా గరిగే రమ్యకృష్ణ-రాజు, జన్ను సురేష్, గోపరాజు కనక స్వామి, బి.రాజశేఖర్, విసం రవీందర్ రెడ్డి లను నియమించినట్లు వెల్లడించారు. ఈ కమిటీ సభ్యులు 3వ తేదీ మంగళవారం నుంచి 7వ తేదీ శనివారం వరకు జరిగే ఎర్రగడ్డ వెంకన్న జాతర ఉత్సవ కమిటీ ధర్మకర్తలుగా కొనసాగుతారని ఈవో వెంకటరావు తెలిపారు.



# శ్రీరామ ట్రాలీ యూనియన్

## రంగశాయిపేట కమిటీ ఎన్నిక

◆ అధ్యక్షుడిగా మచ్చ కుమారస్వామి ఏకగ్రీవం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని రంగసాయిపేట గవిచర్ల క్రాస్ జంక్షన్ లో శ్రీరామ్ ఆటో ట్రాలీ యూనియన్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గూడూరు తిరుపతి రెడ్డి, అధ్యక్షుడిగా మచ్చ కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా మోదం చందర్, కార్యదర్శి ఎలుగాల మహేందర్, సహాయ కార్యదర్శిగా ఇమ్మడిశెట్టి కిషన్, కోశాధికారిగా గుండెకారీ జైపాల్, సహాయ కోశాధికారి మార్గం గోపి, ప్రచార కార్యదర్శులుగా మహమ్మద్ అక్బర్, పస్తం రాజేందర్ తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

◆ పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి
◆ ములుగు కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు :** గ్రీవెన్స్ కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కాగా గ్రీవెన్స్ లో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలపై 14, ఇందిరమ్మ ఇండ్లపై 14, పెన్షన్ లకోసం 14, ఉద్యోగాల కల్పనకు నాలుగు, ఇతర శాఖలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తుపై విచారించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్ లో ఉంచరాదన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడికి స్థలం కేటాయించాలి

□ కలెక్టర్‌కు సర్పంచ్ ఏల్పుల సరిత వినతి



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో మంజూరైన అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి తక్షణమే స్థలం కేటాయించాలని గ్రామ సర్పంచ్ ఏల్పుల సరిత జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ స్థలం కేటాయింపు లేక పనులు ప్రారంభం కాలేదని వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ రాహుల్ శర్మ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్ మంజూరు చేయండి

◆ కలెక్టర్ కు సర్పంచ్ దాడి వసంత వినతి



**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్లపహాడ్ గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ మంజురు చేయాలని కోరుతూ స్థానిక సర్పంచ్ దాడి వసంత తన భర్త రమేష్ తో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి వినతి పత్రం అందజేశారు. తక్కళ్లపహాడ్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠవాల 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ఉన్నప్పటికీ తరగతుల నిర్వహణకు భవనం, గదులు లేవన్నారు. పాఠశాల ప్రాంగాణంలోని ఆటస్థలంలో గత సర్పంచ్ ఆధ్వర్యంలో రైతువేదిక నిర్మించడం వలన ఆటస్థలం లేక మిగిలిన స్థలంలో తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి నిరుపయోగంగా మారిందని వివరించారు. దీంతో విద్యార్థులు ప్రవేట్ పాఠశాలలకు వెళ్తున్నారన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేస్తే పిల్లల తల్లిదండ్రులను ఒప్పించి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ దాడి వసంత కలెక్టర్ కు వివరించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త రమేష్ పాల్గొన్నారు.

# బీజేపీ సన్నాహక సమావేశం

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** భారతీయ జనతా పార్టీ శిక్షణ తరగతుల నిర్వహణకు సన్నాహక సమావేశం సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలో జరిగింది. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలో త్వరలో నిర్వహించనున్న శిక్షణ తరగతులపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా బన్న ప్రభాకర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి శిక్షణ తరగతులు కీలకమని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పై స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరు మార్చి 10వ తేదీన పర్వతగిరి మండలంలో నిర్వహించనున్న శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా నాయకులు, కార్యకర్తలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, సంస్థాగత బలోపేతం వంటి అంశాలపై ఈ శిక్షణ తరగతుల్లో విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి విస్తృత సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మండల నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో మండల నాయకులు కుడికాల శ్రీధర్, బత్తిని దేవేందర్, గొల్లపల్లి సంతోష్ కుమార్, జలంధర్, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సొంతింటి కల నెరవేర్చుతున్నాం

- రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలోని నిరుపేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సాకారం చేస్తోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆదివారం బల్దియా పరిధిలోని 11 వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయల వ్యయంతో మత్వాడ ఈద్గా పునరుద్ధరణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్ పాయ్ లతో కలసి మంత్రి శంకుస్థాపన చేశారు. వరంగల్ నగరంలోని ప్రముఖ కూడలి ఎంజీఎం జంక్షన్ లో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించిన 'తల్లి చేతి తొడుగులో శిశువు' శిశు సంరక్షణ ప్రతిమను నగర మేయర్ మంత్రి ఆవిష్కరించారు. అదే విధంగా బల్దియా పరిధిలోని 40వ డివిజన్‌లో స్టాంప్ డ్యూటీ నిధులు రూ. 1.40 కోట్లు వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, ఉర్స్ స్మశానవాటిక, అసంపూర్తిగా ఉన్న గౌడ సంఘ భవనం మరియు మైనారిటీ కమ్యూనిటీ హాల్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్లు మారుపల్ల రవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, ఉమా దామోదర్ యాదవ్, విజయలక్ష్మి సురేందర్, జిల్లా ఇంచార్జి హౌసింగ్ పిడీ వాణిశ్రీ, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, తహశీల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలి

**ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ**

**ముగిసిన డీసీసీ అధ్యక్షుల రాజకీయ శిక్షణ తరగతులు**

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో గత పది రోజులుగా జరుగుతున్న తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు ఉత్సవం సోమవారం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, సతీమణి అవంతి రెడ్డితో కలిసి రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గాంధీ కుటుంబానికి చెందిన ఒక అరుదైన జ్ఞాపికను రాహుల్ గాంధీకి అందజేశారు. ఈ శిక్షణ తరగతులు 'సంఘటన్ సృజన్ అభియాన్' పేరిట ఫిబ్రవరి 21న ప్రారంభమై మార్చి 2న ముగిసింది. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 75 మంది డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ. వేణుగోపాల్, ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అదే విధంగా వరంగల్ డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ కుటుంబ సమేతంగా రాహుల్ గాంధీని కలిశారు.

# టెండర్ విధానం రద్దు చేయాలి

- లేకుంటే 60వేల చేనేత కుటుంబాలకు నష్టం
- గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి



**వరంగల్ వాయిస్, కొత్తవాడ :** జిల్లా మంత్రి కొండా సురేఖ ఆదేశాలతో సోమవారం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్ లో హరిజన, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని వరంగల్ చేనేత సహకార సంఘాల ప్రతినిధులు కలిశారు. వరంగల్, కరీంనగర్ జిల్లాలో ఉత్పత్తి అవుతున్న కార్పెట్స్, బెడ్ షీట్స్, బెడ్డింగ్ మెటీరియల్ ను టెండర్ విధానం ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు, కాంట్రాక్టర్లకు కేటాయించడం ద్వారా సుమారు 60 వేల చేనేత కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుడూరు శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు మంత్రికి వివరించారు. టెండర్ నుంచి ఈ రెండు వస్తువులను మినహాయించకపోతే చేనేత వ్యవస్థ కుప్ప కూలే ప్రమాదం ఉందన్నారు. టెస్కో, హ్యాండ్లూమ్ డిపార్ట్ మెంట్, సహకార సంఘాలు నిర్వీర్యం అవుతాయన్నారు. దీంతో చేనేత కార్మికులు ఆత్మ హత్యలకు పాల్పడతారని తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రితో చర్చించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంతగాని శ్రీనివాస్, ఎలుగం వెంకటమల్లు, అడిగొప్పుల సంపత్, దూబల రాజేందర్, మాచబత్తుల కుమారస్వామి, ఆడెపు రవి, బూర వేణుమాధవ్, యెలుగం సాంబయ్య, ఓం ప్రకాష్, చిన్న వీరస్వామి, శ్రీనివాస్, ఆకునూరి జయరాములు పాల్గొన్నారు. తదనంతరం చేనేత భవన్ లో చేనేత కమీషనర్ శైలజ రామయ్యర్ ని కలిసి సమస్య తీవ్రతను తెలుపగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో కృతజ్ఞతలు తెలియజేశారు.



## నాయినికి ఘన సన్మానం

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కుడా కాలనీ వెల్ఫేర్, డెవలప్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోకల జనార్ధన్ రెడ్డి, కోశాధికారి నాగుర్ల శంకర్ రావు, ఉపాధ్యక్షుడు చిప్పారి ప్రేమ్ సాగర్, సంయుక్త కార్యదర్శి మాలోతు సుధాకిరణ్, కార్యవర్గ సభ్యులు అరుకొండ శ్రీనాథం, దండబోయిన రమేష్, అనుమాండ్ల నవీన్ రెడ్డి, కుందూరు సునిల్ రెడ్డి, పత్తి దేవేందర్ రెడ్డి, చందుపట్ల రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*– వరంగల్ వాయిస్, హనుమకొండ*

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com